క్లుప్తంగా

బీమా మంజూరు పత్రం అందజేత



మృతుని భార్యకు బీమా మంజూరు పత్రం అందజేసిన ఏఈవో

రామాయంపేట(మెదక్): నర్సంపల్లి తండాలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నార్సింగి మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తౌర్యానాయక్‌కు సంబంధించిన రైతు బీమా మంజూరు పత్రాన్ని గురువారం వ్యవసాయ విస్తరణ అధికారిణి విజృంభణ మృతుడి భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చత్రియా నాయక్, బీఆర్ఎస్ నాయకుడు అంచనూరి రాజేశ్, నార్సింగి సహకార సంఘం డైరెక్టర్ బిర్యా, తండా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాషానాయక్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

టేక్మాల్(మెదక్): ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు నీటి ప్రవాహం ఉధృతంగా కొనసాగుతుందని మంజీరా నది పరివాహక ప్రాంతానికి వెళ్లొద్దని ఎస్ఐ రమేశ్ తెలిపారు. గురువారం ఆయన టేక్మాల్‌లో మాట్లాడుతూ.. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, కుంటలు, అలుగులు పారుతున్నాయని హెచ్చరించారు. అత్యవసర సమయాల్లో 100 డయల్ చేసుకోవాలని సూచించారు.

రైతు రుణాల్లో గణనీయమైన ప్రగతి

స్టేట్ బ్యాంక్ డీజీఎం ప్రఫుల్ల కుమార్



మాట్లాడుతున్న ప్రఫుల్ల కుమార్

నర్సాపూర్‌రూరల్: మహిళా సంఘాల రుణాలు మరియు రైతు రుణాల్లో స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ గణనీయమైన ప్రగతి సాధించిందని డీజీఎం ప్రఫుల్ల కుమార్ కొనియాడారు. గురువారం నర్సాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు రుణాలను రికవరి చేయడంలో ముందుందని కొనియాడారు. అంతేకాకుండా మహిళా సంఘాల సభ్యులకి స్వయం సహాయక రుణాలతో పాటు అదనంగా ముద్ర రుణం కూడా ఇస్తున్నామన్నారు. రైతు రుణాల రెన్యువల్‌లో బ్రాంచ్ మూడేళ్లలో గణనీయమైన ప్రగతిని సాధించిందని ఈ సందర్భంగా సిబ్బందిని డీజీఎం ప్రశంసించారు. ఈ సమావేశంలో రీజినల్ మేనేజర్ అరుణ జ్యోతి, చీఫ్ మేనేజర్‌లు కెఎస్ రావు, సునీల్ గాంధీ, నర్సాపూర్, కౌడిపల్లి మండలాల ఏపీఎంలు, సర్పంచులు, రైతులు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ధర్నాకు తరలిన పంచాయతీ కార్మికులు

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మెదక్ కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాకు శివ్వంపేట మండలం నుంచి కార్మికులు తరలివెళ్లారు.

పాత ఇళ్లల్లో ఉండొద్దు



దూప్‌సింగ్ తండా వద్ద కూలిపోయిన బ్రిడ్జిని పరిశీలిస్తున్నఆర్డీవోఅంబదాస్

హవేళీఘనపూర్: వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నందునా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ ఆర్డీవో అంబదాస్ అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని వాడి గ్రామ పంచాయతీ దూప్‌సింగ్ తండాకు వెళ్లే బ్రిడ్జి కూలిపోయిన సందర్భంగా ఆయన పరిశీలించారు. ప్రజలు పాత ఇళ్లలో ఉండోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యామిరెడ్డి, తహసీల్దార్ నవీన్, సర్వేయర్ రమేశ్, పోలీస్ సిబ్బంది రాజు పాల్గొన్నారు.

చెరువుకు గండి..

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి కుడి చెరువుకు గండిపడింది. వర్షాకాలం ఆరంభానికి ముందే తూము మరమ్మతులు చేపట్టాలని సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోయింది. గతంలో తూము పరిశీలించిన ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో చెరువు కట్ట కుంగి బుంగ పడింది. దీంతో వర్షపు నీరు వృథాగా దిగువకు పారింది. ఈ నీటి వృథాను అరికట్టకపోతే చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.

ముసురు.. ఆగని ఇబ్బందులు

జిల్లా వ్యాప్తంగా వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, కుంటలు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయి. అలుగులు పారుతున్నాయి. బుధవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి పాత ఇళ్లు కూలాయి. ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని పెద్దమ్మగడ్డ తండా, హకీంపేట, నాగ్సాన్‌పల్లి, ఏదులపల్లి మట్టి రోడ్లతో పాటు వెల్దుర్తి నుంచి జిల్లా కేంద్రం మెదక్‌కు, ఉప్పులింగాపూర్ నుంచి మాసాయిపేటకు వెళ్లేదారులు మొత్తం గుంతలమయ మయ్యాయి. టేక్మాల్‌లో గురువారం 36.8ఎంఎం, శివంపేటలో 60.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. గుండువాగు ఉధృతంగా ప్రవహించడంతో టేక్మాల్-జోగిపేట, ఎలకుర్తి-జోగిపేట ప్రధాన రహదారిపై నుంచి వర్షం నీరు ప్రవహిస్తోంది. అక్కడక్కడ రాకపోకలు నిలిచిపోయాయి.



నీట మునిగిన బృందావన్ కాలనీ



రామాయంపేటలో ధ్వంసమైన రోడ్డును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, కౌన్సిలర్లు



కొడిపల్లి: వెల్మకన్న కలినక చెరువు అలుగు



నిజాంపేట: తిప్పన్నగుల్ల గ్రామంలో వర్షానికి కూలిన ఇల్లు



సితారం తండాలో కూలిన ఇల్లు



తూప్రాన్: రహదారిపై కూలిన వృక్షాన్ని జేసీబీతో తొలగిస్తున్న అధికారులు



నిజాంపేట: చల్మెడ, నిజాంపేట రోడ్డుపై వేసిన బారికేడ్లు



కొడిపల్లి: వెంకట్రావ్‌పేట రోడ్డులో నీటి గుంతలు



నర్సాపూర్ రూరల్: చిన్న చింతకుంట రోడ్డులో నేలకొరిగిన చెట్టు



రేగోడ్: వర్షానికి కూలిపోయిన చాకలి శివవ్వ ఇల్లు



చిలప్‌చెడ్: కూలిన ఇల్లును పరిశీలిస్తున్న ఎంపీడీఓ శశిప్రభ



శివ్వంపేటలో ఇండ్ల ముందర నిలిచిన వరదనీరు



టేక్మాల్-జోగిపేట రహదారిపై పారుతున్న గుండువాగు

ప్రజల సంక్షేమమే ధ్యేయం

- మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి
- కూలిన ఇండ్ల పరిశీలన

మెదక్ మున్సిపాలిటీ: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మెదక్ పట్టణంలో ఆమె పర్యటించారు. కూలిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావొద్దన్నారు. జలమయమైన మెదక్ పట్టణంలోని సాయినగర్, ఆటోనగర్, వెంకట్రావు నగర్ కాలనీలను మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ అధికారులు, కౌన్సిలర్లతో కలసి వర్షంలో పర్యటించారు.

కూలిన ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే..

మెదక్ పట్టణంలోని మిల్టీ కాలనీలో కూలిన ఇల్లును ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరిశీలించారు. కాలనీలో ప్రమాదవశాత్తు ఇల్లు కూలి గాయపడిన గర్భిణిని ఆసుపత్రికి తరలించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం గోల్కొండ వీధి, మార్కెట్ యార్డ్ వెనకాల ఇండ్లను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ జానకి రాంసాగర్, డీఈ మహేశ్, కౌన్సిలర్లు సంయోద్దీన్, సులోచనప్రభు రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, రాగి అశోక్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ పట్టణంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్‌లో..

మెదక్: బాధిత కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం రాత్రి మెదక్ పట్టణంలోని మిలిటరీ కాలనీకి చెందిన మహమ్మద్ సర్వర్ ఆటో డ్రైవర్ ఇల్లు కూలింది. ఈ ఘటనలో తన భార్య, కూతురుకు తీవ్రగాయాలయ్యాయి. ఈ కార్యక్రమంలో మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ హఫీజ్, నాగిరెడ్డి, సల్మాన్, సంజీవ్, జాకీర్, ప్రభాకర్, జకారియ పాల్గొన్నారు.

రైతులకు ఊరట

- స్పందించిన అధికారులు
- కలెక్టర్‌కు కృతజ్ఞతలు

సాక్షి ఎఫెక్ట్

రేగోడ్(మెదక్): పంటల సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ పని చేయడం లేదని అధికారులకు విన్నవించినా స్పందన కరువైంది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు 'సాక్షి, అండగా నిలిచింది. సాక్షి కథనంతో అధికారులు స్పందించారు. రేగోడ్‌లోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో ఓ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మత్తులు చేయించినా తరచూ కాలిపోతోంది. ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బందికి తెలిపినా వారు పట్టించుకోలేదు. నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉంచిన నారుమళ్లు వర్షానికి పాడవుతోందని రైతులు వారి గోడును వెళ్లబోసుకున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఈ నెల 23న 'మొరాయిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్, అనే కథనం 'సాక్షి'లో ప్రచురితమవ్వడంతో జిల్లా అధికారులు అలర్ట్ అయ్యారు. స్పందించిన కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎనిమిది మంది సిబ్బంది నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేశారు. మళ్లీ పాడవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని వారు పేర్కొన్నారు. అధికారుల కృషి పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో సహకరించిన కలెక్టర్, డీఈ, 'సాక్షి'కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో ఏఈ యాసిన్, సబ్ ఇంజనీర్ శేఖర్, పోల్‌మెన్ రమేశ్, లైన్ ఇన్‌స్పెక్టర్ పోచయ్య, ఎస్‌పీఎం ఏఈ మహేశ్, జూనియర్ లైన్‌మెన్‌లు శివరాజ్, నాగరాజులు పాల్గొన్నారు.



నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన దృశ్యం

ఘనంగా బోనాలు



శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటలోని ఎస్సీ కాలనీలో గురువారం ఘనంగా బోనాలు నిర్వహించారు. ప్రతియేట ఆషాడ మాసంలో గ్రామ దేవతలకు పూజలు నిర్వహించడం ఆనావాయితీ. అందులో భాగంగా గ్రామ దేవతలకు భక్తు లు పూజలు నిర్వహించి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఉత్సవాలకు జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ లను నిర్వాహకులు సన్మానించారు.

మహిళా,శిశు సంక్షేమ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- మిషన్ శక్తి జిల్లా జనరల్ స్పెషలిస్టు కవిత
- హెల్ప్‌లైన్‌పై అవగాహన

టేక్మాల్(మెదక్): మహిళా శిశు సంక్షేమశాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మిషన్‌శక్తి జిల్లా జనరల్ స్పెషలిస్టు కవిత తెలిపారు. గురువారం టేక్మాల్ మండలంలోని బొడ్మట్‌పల్లి చౌరస్తాలో బస్సులోని ప్రయాణికులకు హెల్ప్‌లైన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమ ఉద్యోగాలలో కానీ, రవాణాలోగానీ మరెక్కడైనా సమస్యలుంటే 181 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్యవివాహాలు, పిల్లల అమ్మకాలు, అనాథ పిల్లలు ఉన్నా 1098కి ఫోన్ చేయాలని సూచించారు. 60సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు పింఛన్ రాకపోయినా, ఇంట్లో పిల్లలు తల్లిదండ్రులను బాగా చూసుకోకపోయినా 14567నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వికలాంగుల పింఛన్‌లు, సదరం సర్టిఫికేట్లకోసం, సైకిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నా 155326 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ, దీపిక తదితరులు పాల్గొన్నారు.



బస్సులో అవగాహన కల్పిస్తున్న కవిత

రైతు సంక్షేమమే బీజేపీ లక్ష్యం

రైతు సమృద్ధి కేంద్రాల ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ

కౌడిపల్లి(నర్సాపూర్): రైతు సమృద్ధి కేంద్రాలలతో రైతులకు ఉపయోకరంగా ఉంటుందని కోరామండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మార్కెటింగ్ మేనేజర్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 1.25లక్షల పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేశారన్నారు. డీలర్ పోల ప్రభాకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, వెల్మకన్న సర్పంచ్ రాజేందర్, మండల అధ్యక్షుడు రాకేశ్, తదితరులులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట మండలంలోని చందంపేట, జంగరాయి సహకార కేంద్రల వద్ద ఏర్పాటు చేసిన ప్రధాని ప్రసంగాన్ని వీక్షించారు. బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, నందారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): రైతుల మేలుకోసం కిసాన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు.

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని కొరమండల్ ఫర్టిలైజర్ కేంద్రంలో బీజేపీ శ్రేణులు వీక్షించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్ధన్‌రెడ్డి, శంకర్‌గౌడ్, సంగయ్య, సిద్ధరాంలు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్: రైతు రాజ్యం దిశగా బీజేపీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ పేర్కొన్నారు. మహేశ్‌గౌడ్, యాదగిరి, నర్సోజీ, తదితరులు పాల్గొన్నారు.



తూప్రాన్: ప్రధానమంత్రి ప్రసంగాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

చేగుంట(తూప్రాన్): చేగుంటలోని కిసాన్ సమృద్ధి కేంద్రంలో ప్రధాని మోడీ ప్రసంగాన్ని మండల శాఖ అధక్షుడు భూపాల్ వీక్షించారు.

నర్సాపూర్: రైతుల కోసం ప్రధాని పనిచేస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, స్థానిక మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ చెప్పారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మల్లేష్‌గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ అబ్దుల్ కలాం వర్ధంతి

టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లి చౌరస్తాలో దివంగత మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలోని కలాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు బస్వరాజ్, హెచ్‌ఎం కలాలి ధనుంజయగౌడ్, హెడ్ కానిస్టేబుల్ వీరప్ప, నాకలాలి రాజేశ్వర్ గౌడ్, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

◆ విద్యుదాఘాతంతో గేదె మృతి

చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన చిలప్‌చెడ్ మండలం చండూర్ శివారులో చోటు చేసుకుంది. గురువారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చండూర్ గ్రామానికి చెందిన యాదుల్లా రోజులాగే మంజీరా వాగు వద్దకు మేతకోసం తీసుకెళ్లాడు. అక్కడ మేత మేస్తూ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది.

◆ బాధిత కుటుంబానికి పరామర్శ

రామాయంపేట(మెదక్): ఆర్ వెంకటాపూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన వెంకుగారి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులను గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌సాగర్, మధుసూదన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ ఆర్థిక సాయం

చిలప్‌చెడ్(నర్సాపూర్): గంగారం గ్రామానికి చెందిన సిరిపురం రత్నయ్య నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. దీంతో గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.8వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమత, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు సతీష్, ఉపాధ్యక్షుడు అజయ్, కార్యదర్శి ప్రభాకర్, నాగరాజు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట(నర్సాపూర్): నివాసగృహం కూలిపోయిన బాధిత కుటుంబానికి ప్రజా ప్రతినిధులు గురువారం ఆర్థికసాయం చేశారు. సితారం తండాలో సహదేవ్ ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తాలు రూ.10వేలు ఆర్థికం సాయం చేశారు.

◆ బోరునుంచి పొంగుతున్న నీరు

అల్లాదుర్గం(మెదక్): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భూగర్భ జలాలు పెరిగి బోరు నుంచి నీరు ఉబికివస్తుంది. ఈ సంఘటన అల్లాదుర్గం మండలం చిల్వెర గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. చిల్వెర గ్రామానికి చెందిన ఇటిక్యాల చంద్రయ్య ఆరు నెలల క్రితం ఇంటి నిర్మాణానికి బోరు వేసుకున్నాడు. బోరులో నీళ్లుపడ్డాయి. బోరు మోటారు వేస్తే నీళ్ల వచ్చేవి. ఇప్పుడు మోటార్ ఆన్ చేయకుండానే నీళ్లు పైకి ఉబికి వస్తుందని ఆనందం వ్యక్తం చేశాడు.

◆ రేగోడులో కూలిన ఇండ్లు

రేగోడ్(మెదక్): భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ లక్ష్మణ్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు ఆయా గ్రామాల్లో 34 ఇండ్లు కూలిపోయాయని చెప్పారు. కూలిన ఇండ్ల నివేదికను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందజేస్తున్నామని తెలిపారు.

◆ చెరువు, కుంటల పరిశీలన

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాలలో చెరువు కుంటలను ఐబీ డీఈ జగన్నాథం గురువారం పరిశీలించారు. వర్షాలు ముమ్మరంగా కురుస్తుండటంతో పలు గ్రామాలలో చెరువు కుంటలు నిండి అలుగులు పారుతున్నాయన్నారు. కౌడిపల్లి మినిట్యాంక్‌బండ్ పెద్ద చెరువు, వెంకట్రావ్‌పేట గూడెం చెరువు, తునికి కలీల్‌సాగర్‌ను పరిశీలించారు. అలుగు పారుతుండటంతో నీటి ప్రవాహంవద్దకు వెళ్లొద్దని సూచించారు.

◆ పంట పొలాల పరిశీలన

అల్లాదుర్గం(మెదక్): ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు రైతులు ఖరీఫ్ సాగులో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని అల్లాదుర్గం మండల వ్యవసాయాధికారి రాజేశ్ కుమార్ పేర్కొన్నారు. అల్లాదుర్గంలో రైతుల పొలాలను పరిశీలించారు.

◆ మెదక్ చేరిన సంకల్ప రథం

మెదక్: పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు పాత పెన్షన్ అమలుకు 16న అలంపూర్‌లో మొదలైన పాత పెన్షన్ సాధన సంకల్ప రథం గురువారం మెదక్ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంతోపాటు సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్ స్వాగతం పలికారు.